క్లుప్తంగా

ఈవోపీఆర్డీగా శ్రీనివాసరావు



పెదపారుపూడి: మండల ఈవోపీఆర్డీగా వంగా శ్రీనివాసరావు (వంశీ) ఉద్యోగోన్నతిపై మండలానికి బదిలీపై వచ్చారు. కై కులూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు వద్ద పీఏగా పని చేస్తూ ఉద్యోగోన్నతి రావటంతో మండల ఈవోపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించటం జరుగుతుందన్నారు.

ఫిజియో థెరపీతో ఆరోగ్యం మెరుగు



పెదపారుపూడి: స్థానిక ప్రాథమిక పాఠశాల-1లో దివ్యాంగులకు శుక్రవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ కామరాజు ఆరుగురు చిన్నారులకు థెరపీ చేశారు. ప్రతి వారం క్రమం తప్పకుండా థెరపీ చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు హరిబాబు, కిషోర్‌బాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తోట్లవల్లూరు: మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఉయ్యూరు డీఈఈ డి.కృష్ణానాయక్ తెలియజేశారు. వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, పాములలంక, పెనమకూరు, యాకమూరు, దేవరపల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల మధ్యలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే డీఎన్నార్



ఆచవరంలో సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కై కలూరు: గ్రామాల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. ఆచవరంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 40 మంది మహిళలకు పట్టాలను పంపిణీ చేశారు. తర్వాత గ్రామంలో నూతనంగా పింఛను పొందిన 39 మందికి మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పథకాలు ఎన్నడూ లేవన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలతో ఆయన కుమారుడు వైఎస్ జగన్ పాలన ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ధర్మరాజుల నాగమణి, ఉలిసి వసంతకుమారి, నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు, ఉలిసి శ్రీనివాసరావు, మాడపాటి కనక చింతయ్య, మాడపాటి ఏసురాజు, సన్నిద కృష్ణరాజు, గొర్ల పోతురాజు, యేసుబు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్ల ఆవిష్కరణ



సురక్ష బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గోగం సురేష్, తదితరులు

వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ సచివాలయం-1 వద్ద వలంటీర్లకు శుక్రవారం ఆరోగ్య సురక్ష క్యాంపులపై అధికారులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ దేశంలో ఏక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించటానికి గ్రామాల్లో క్యాంపు నిర్వహించి అక్కడిక్కడే ఉచితంగా వైద్యం అందిస్తారన్నారు. జనగన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ను విడుదల చేశారు. ఎంపీటీసీలు జాజుల శ్రీనివాసరావు, చవలవాడ పద్మజ, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, తహసీల్దార్ వి.నాగభూషణం, ఆవోపీఆర్డీ వి. వంశీ, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మండవ జానకరామయ్య (మున్నా) గ్రామ పంచాయతీ కార్యదర్శి సాగర రాణి, వీఆర్వో చాట్ల అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొమరవోలు(పామర్రు): జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని కొమరవోలు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, గ్రామ సర్పంచ్ దిరిశం రత్నకుమారి, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎంపీటీసీ కారుమంచి నాగమల్లేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు శింగవరపు రామచంద్రరరావు, సచివాలయ కన్వీనర్లు కాకరాల కోటేశ్వరరావు, రామచంద్రరరావు, జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి: అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటరమణ మాట్లాడుతూ వలంటీర్ ఇంటింటికీ వెళ్లి, జగనన్న ఆరోగ్య శిబిరం తేదీ వివరిస్తారని పేర్కొన్నారు.

తహసీల్దార్ కే రాజ్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఎం.అనీల, సుమ, జెడ్పీటీసీ ఎం.విజయనిర్మల పాల్గొన్నారు.

మొవ్వ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్లను ఎంపీపీ కొండేటి ఇందిర, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి వేదరాజ్ అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ తూము పూర్ణ చంద్రరావు, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మండలంలోని చాగంటిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పలు రకాల ఆరోగ్య పరీక్షలు జరుపుతారని ఆయన తెలిపారు. ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించి తమ ఆరోగ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న, పంచాయతీ కార్యదర్శి సత్యన్నారాయణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి జయప్రదం చేయాలని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. పథకం నిర్వాహణపై కైకలూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో ఎస్.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 30వ తేదీ నుంచి నలుగురు డాక్టర్లతో వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు. కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భత్రాజు శివాజీ, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఈవోపీఆర్డీ రవిశంకర్, సీతనపల్లి పీహచ్‌సీ డాక్టరు బి.హేమలత, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

కొత్త పింఛన్ల పంపిణీ



గురజలో పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ

పామర్రు: మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను శుక్రవారం పలుచోట్ల పంపిణీ చేశారు. పామర్రు గ్రామ శివారు ప్రాంతమైన చెన్నువానిపురంలో స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాలతో అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నత్తా నాని తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో ఐనంపూడిలో లబ్ధిదారులకు కొత్త పెన్షన్‌లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పామర్తి త్రినేత్రి, పీఏసీఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పామర్తి వెంకట్, స్థానికులు పాల్గొన్నారు. మండల పరిధి కురుమద్దాలిలో గ్రామస సర్పంచ్ జీ విజయభారతి, తదితరులు పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు.

అర్హులందరికీ పింఛన్లు

ముదినేపల్లి రూరల్: మండలంలోని గురజలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ శుక్రవారం అందజేశారు. మండల వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో నూతన పింఛన్లను అందజేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు రాచూరి రాధా, కుమార్, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

తోట్లవల్లూరు: అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్తపై తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..మండలంలోని చినపులిపాకకు చెందిన మాతంగి పూజితకు గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన విజయకుమార్‌తో పది నెలల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.15 లక్షల కట్నం, పది కాసుల బంగారం పూజిత కుటుంబ సభ్యులు విజయకుమార్‌కు ఇచ్చారు. ఇంకా అదనపు కట్నం కావాలంటూ భర్త విజయకుమార్ వేధిస్తుండటంతో పూజిత స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ విశ్వనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చవితి వేడుకలకు అనుమతి తప్పనిసరి

–సీఐ కృష్ణకుమార్



కైకలూరు: నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకల నిర్వాహకులు ముందస్తు పోలీసు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కైకలూరు సర్కిల్ సీఐ బి.కృష్ణకుమార్ శుక్రవారం చెప్పారు. మండప నిర్వాహకులు ఐదుగురు కంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వివరాలు పోలీసుస్టేషన్‌లో అందించాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తే యజమాని, అధికారి సమ్మతి ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు మండపాల వద్ద ఇసుక, నీళ్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని పేర్కొన్నారు.

బీసీ బాలికల హాస్టల్ తనిఖీ

పామర్రు: వసతి గృహాల విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వాలని ఫుడ్ కమిషన్ సభ్యురాలు జీ దేవి అన్నారు. స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థుల ఇబ్బందుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతితో పాటు విద్యాబోధన కూడా సక్రమంగా నిర్వహించాలన్నారు. ఉదయం , సాయంత్రం సమయాల్లో విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, స్థానికులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి

పారదర్శక పాలనే ప్రభుత్వ ధ్యేయం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- జమీగొల్వేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వం సక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

జమీగొల్వేపల్లి(పామర్రు): ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గతనాలుగున్నర ఏళ్ల పాలనలో అందించిన పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరత్రాలను ఇంటింటికీ అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కారానికి ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, గ్రామ సర్పంచ్ ఆర్‌కాంతకుమారి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్‌సభ్యులు హస్మతుల్లా, దగ్గుమిల్లి, కొమరవోలుసర్పంచ్ చంద్రశేఖర్‌రావు, రత్నకుమారి, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, వల్లభనేని బుల్లిబాబు, కొల్లి గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, మర్రెడ్డి శేషురెడ్డి, కుర్చేటి ఆంజనేయులు, నవుడు సింహాచలం, పాలడుగు రాం ప్రసాద్, పెయ్యలరాజు, ప్రసాద్, ఎస్.రామచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం



ఇంజినీర్లను సత్కరిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

గుడివాడ టౌన్: ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది వివిధ శాఖలకు చెందిన ఇంజినీర్లను సత్కరించారు. స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో ఇంజినీర్స్ డే నిర్వహించారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న, విశ్రాంత ఇంజినీర్లను సత్కరించారు. సమాజానికి సేవలు అందిస్తున్న ఇంజినీర్లను గౌరవించడం కనీస బాధ్యత అని క్లబ్ సభ్యులు అన్నారు. క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, కోశాధికారి చింత రామకృష్ణ జెడ్‌సీ శివరామకృష్ణ, సభ్యులు లింగం చిట్టిబాబు, పాన్నూరు సత్యనారాయణ, కొమరవోలు రామకృష్ణ, ఎం.రామకృష్ణ, బొప్పన కుటుంబరావు, కోన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వీకేఆర్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో..

స్థానిక వికార వీకేఆర్ వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.హెచ్.వి.ప్రసాద్‌రావు, కరస్పాండెంట్ మెమొరీ కోదండరామయ్య డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం

- రూ.15 కోట్లు వెచ్చించి అభివృద్ధి
- రోజుకు 500 మందికి పైగా పేదలకు వైద్యం
- ప్రజలను తప్పుదారి పట్టించేందుకే విమర్శలు
- ఆస్పత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి



నారాయణరెడ్డి

గుడివాడ టౌన్ : గుడివాడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న నేపథ్యంలో పచ్చ పత్రికలు పనిగట్టుకుని తప్పుడు రాతలు రాయటం సరికాదని హాస్పిటల్ అభివద్ధి కమిటీ ఛైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓ పత్రిక అనేకమార్లు ఆసుపత్రిలో అసౌకర్యాలు, కరెంటు కోతలు అంటూ నిత్యం విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. గత నాలుగు సంవత్సరాలు ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వర నాని కృషితో సుమారు రూ.15 కోట్లు ఖర్చు చేసి, వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతోపాటు 21 మంది వైద్యులను వైద్య నిపుణులను, వైద్య సిబ్బంది, టెక్నీషియన్లను ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. రోజుకు సుమారు 500 పైబడి పేదలకు ఉచిత వైద్యం మెరుగైన రీతిలో అందిస్తున్నామని తెలిపారు. జరిగిన అభివద్ధిని, సేవలను విస్మరించి ప్రజలను తప్పుదారి పట్టించడం సరైనది కాదని, వీరిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధపడతామని ఆయన అన్నారు.

డ్రెయిన్ పూడిక తీయాలని వినతి



ఆర్డీవో కార్యాలయ ఏఓ శ్రీను నాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

గుడివాడ టౌన్: చంద్రయ్య డ్రెయిన్ పూడిక తీయకపోవడంతో పొలాలు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సొంటి ఉమామహేశ్వరరావు అన్నారు. డ్రెయినేజీలు బాగు చేయకపోవటం వల్ల వరి పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. పెద్ద ఎరుకపాడు, బేతవోలు పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ డ్రెయినేజీ కార్యాలయం వద్ద శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన ధర్నా నిర్వహించారు. రైతుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై డ్రెయినేజీ కార్యాలయంలో అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి, రైతులు పాల్గొన్నారు

నాడు-నేడు పనుల పరిశీలన

తోట్లవల్లూరు: ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఎస్ఎస్ఏ జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ధూర్జటి ఫణి ఆదేశించారు. తోట్లవల్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులను ఎంఈఓ జి.వెంకటేశ్వరరావు వివరించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుభాన్, ఎంఈఓ (2) సురేష్, పీఆర్ ఏఈఈ రాఘవరావు, ఇన్‌చార్జి హెచ్ఎం సురేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ బహుమతుల ప్రదానం

ముదినేపల్లి రూరల్: పెదపాలపర్రు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు జే శాంతకుమారి శుక్రవారం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పాఠశాలలో ఇటీవల స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

■ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ముదినేపల్లి రూరల్: పదో తరగతి పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ కే నరేష్‌కుమార్ అన్నారు. మండలంలోని వడాలి జెడ్పీహైస్కూల్‌ను శుక్రవారం తనిఖీ చేసి పదో తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాల్లోని పలు అంశాలను వివరించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పాఠశాల ప్రగతిని వివరించారు.

■ పోషకాహారంతో ఆరోగ్యం

ముదినేపల్లి రూరల్: వడాలి అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ కే నాగమల్లీశ్వరి పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. స్థానిక ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

■ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: తమ పాఠశాలకు చెందిన విద్యార్థి కరాటే పోటీలో ప్రతిభను కనబరిచి బహుమతి సాధించినట్లు కేకేఆర్ గౌతమ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎం .సత్యారాం శుక్రవారం తెలిపారు. ఈ నెల 9,10 తేదీల్లో కేరళలోని తిరువనంతపురంలో జరిగిన రెండవ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్-2023 పోటీల్లో పాల్గొన్న తమ విద్యార్థి బి. జస్వంత్ 13 సంవత్సరాల విభాగంలో తృతీయ స్థానం సాధించారని ఆయన పేర్కొన్నారు. జస్వంత్‌ను కోచ్ ఎస్.వెంకటేశ్వరరావును ప్రిన్సిపాల్స్ లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రినా అభినందించారు.

■ చిట్టి చేతులు.. గట్టి సాయం



కై కలూరు: వాళ్లందరూ వదర్లపాడు ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నారు. తమసహచర విద్యార్థిని నాగదుర్గ ఇంటి వద్ద ఆటలాడుతుంటే కింద పడి చేయి విరిగింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆ కుటుంబం ఇబ్బంది పడుతోంది. సహచర విద్యార్థులందరూ ఇంటి వద్ద అమ్మానాన్నలను అడిగి రూ.1,500 సేకరించారు. హెచ్ఎం రవిశంకర్, ఉపాధ్యాయులు నాగిని, లక్ష్మి కొంత సహకారం అందించారు. ఎంఈవో డి.రామారావు చేతుల మీదుగా నగదును శుక్రవారం పాఠశాల వద్ద నాగదుర్గకు అందించారు. విద్యార్థుల్లో పరిమిళించిన మానవత్వాన్ని ఎంఈవో, గ్రామస్తులు అభినందించారు.

■ రేపు ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణీ

కైకలూరు: నియోజకవర్గంలో భక్తులకు ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణీకి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఏర్పాట్లు చేశారు. మండవల్లి మండలం పెరికేగూడెంలో ఎమ్మెల్యేకు చెందిన డాల్ఫిన్ పాలిమర్స్ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు విగ్రహాలను పంపిణీ చేస్తారు. ఒక్కో విగ్రహం 3 అడుగులు, 6 అడుగులు సైజులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి మండలంలో ఇప్పటికే టోకెన్లు అందించారు. నియోజకవర్గంలో 245 మందికి విగ్రహాలు అందించనున్నారు. ఏటా ఎమ్మెల్యే డీఎన్నార్ ఉచిత విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు.